క్లుప్తంగా

రాజగోపురాల నిర్మాణానికి లక్ష విరాళం


నగదు డీడీ అందిస్తున్న రమేష్ దంపతులు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ పునరుద్ధరణలో భాగంగా నిర్మిస్తున్న నాలుగు రాజగోపుర ప్రాకారాల నిర్మాణానికి పట్టణానికి చెందిన ఐడియల్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మూర్తి రమేష్, గాయత్రి దంపతులు ఆదివారం రూ.1,00,116 విరాళాన్ని ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు అందించారు. కార్యక్రమంలో రమేష్ కుటుంబ సభ్యులతో పాటు ప్రధాన అర్చకులు అప్పనాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవరావు మాట్లాడుతూ.. రాజగోపురాల నిర్మాణాల పనులు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పర్యవేక్షణలో వేగంగా సాగుతున్నాయని, దాతలు కూడా స్పందిస్తున్నారని తెలిపారు.

ఘనంగా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం


పూజలందుకుంటున్న లక్ష్మీ గణపతి స్వామి

దర్శి: పట్టణంలోని లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో నాలుగో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోటి సోమవారం పురస్కరించుకుని లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు వేదపండితుల చేసి ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించినట్లు ఆలయ గురుస్వామి రమణయ్య తెలిపారు. హాజరైన భక్తులకు పంచామృత తీర్థ, అల్పాహార ప్రసాదాలు అందజేశారు.

దొనకొండలో సీసీ రోడ్డు శంకుస్థాపన


సీసీ రోడ్డుకు కొబ్బరికాయ కొడుతున్న సర్పంచ్

దొనకొండ: స్థానిక అరబస్తాన్ వీధిలో రూ.10 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ ఆదివారం ప్రారంభించారు. సీసీ రోడ్డుకు జిల్లా చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నిధులు మంజూరు చేయటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా నేత్ర శిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ ఉషామురళి, సర్పంచ్ రత్నకుమారి

దొనకొండ: స్థానిక సాయి విజ్ఞాన హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన మెగా కంటి వైద్య పరీక్షలకు విశేష స్పందన వచ్చింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు నీరజ, ఆకాంక్ష, స్పందన వారు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేశారు. 120 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. వారిలో 50 మందిని గుంటూరులోని కంటి వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారిని మంగళవారం తీసుకెళ్తున్నట్లు వైద్యులు చెప్పారు. తొలుత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ ప్రారంభించారు. మరలా కంటి వైద్యశాల వారు దొనకొండలో కంటి వైద్య పరీక్షలు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు.

దిశ చట్టంపై అవగాహన అవసరం

గుడ్లూరు: దిశ చట్టం, మహిళా సాధికారితపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై కె.ప్రసాద్‌రెడ్డి అన్నారు. గుడ్లూరు ఎర్రప్రగడ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు


ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి


ప్రత్యేక అలంకారంలో గంగాభవాని అమ్మవారు


గొట్లగట్టులో పూజలు చేస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో కోటిసోమవారం

మార్కాపురం టౌన్: కార్తీక మాసంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. ఆదివారం కోటిసోమవారం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు. మార్కాపురం శివారులోని అల్లూరి పోలేరమ్మ అమ్మవారి ఆలయానికి పట్టణ ప్రజలతో పాటు వేములకోట, సీతనాగులవరం, రామచంద్రపురం తదితర గ్రామాల భక్తులు కుంకుమ బండ్లతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈవో చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట, తిప్పాయిపాలెం, గజ్జలకొండ, నికరంపల్లి గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వేములకోట శివాలయంలో అర్చకులు దామసాని చంద్రశేఖర శర్మ, జిల్లెల్ల నాగరాజుశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. అత్యంత పురాతనమైన వేములకోట శివాలయంలో ఈనెల 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం, స్వామివారి కల్యాణం నిర్వహించడంతోపాటు జ్వాలా తోరణం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు దామసాని వెంకట్రామయ్య తెలిపారు. పౌర్ణమి రోజున రుద్రాభిషేకాలు చేస్తామని చెప్పారు.

తర్లుపాడు: కేతగుడిపి గ్రామంలోని గంగా పార్వతి సమేత కేదారేశ్వరస్వామి ఆలయంలో కోటిసోమవారం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారికి అభిషేకాలు చేశారు. మార్కాపురం పట్టణంతోపాటు సమీప గ్రామాల భక్తులు హాజరై అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రాము, రాఘవశర్మ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

కొనకనమిట్ల: గొట్లగట్టు, కొనకనమిట్ల, రేగడపల్లి, పెదారికట్ల, ఎదురాళ్లపాడు, చినారికట్ల, బ్రాహ్మణపల్లి, సలనూతల, అంబాపురం గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు కోటి సోమవార పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు శ్రీశైలం, భైరవకోన, రామతీర్థం పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు.

తపోవనం పీఠాధిపతి ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయాలలో తుని తపోవనం పీఠాధిపతి శ్రీసచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆదివారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం ఆలయాలకు వచ్చిన ఆయనకు ఈఓ చెన్నకేశవరెడ్డి, అర్చకులు ప్రసాదశర్మ, విశ్వనారాయణశాస్త్రి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. కార్తీక మాసం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేకంగా అభిషేకాలు, కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.

గుంటిగంగా భవానికి ప్రత్యేక పూజలు

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు విజయలక్ష్మీ, ప్రకాశరావు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు 12 చీరెలు బహూకరించారు. ఈఓ భాస్కరరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం ఏర్పాటు చేశారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

వైభవంగా శ్రీవారి చక్ర స్నానం

పొదిలి: స్థానిక శ్రావణి ఎస్టేట్‌లో వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి చక్రస్నానం వైభవంగా సాగింది. ముందుగా ఉభయదాతలు యాదాల కోటేశ్వరరావు, జయప్రద దంపతులు హోమం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉభయదాతలు శ్రావణి వెంకటేశ్వర్లు, విజయగౌరి, వరికుంట్ల అనిల్, లక్ష్మీ సురేఖ దంపతులు చక్రస్నానం కార్యక్రమం పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఉత్సవ కార్యక్రమాలు తిలకించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాలను అధ్యక్షులు యక్కలి శేషగిరిరావు, కార్యదర్శి పెరుమాళ్ల భాస్కర్‌రావు, కోశాధికారి శనగపల్లి నాగేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.


ప్రత్యేక పూజలు చేసిన తుని తపోవనం పీఠాధిపతి


స్వామివారి చక్రస్నానంలో ఉభయదాతలు


కేతగుడిపి శివాలయంలో అభిషేకంలో పాల్గొన్న భక్తులు


వేములకోట శివాలయంలో అభిషేకం చేస్తున్న అర్చకులు

గ్రంథాలయంలో మహిళా దినోత్సవం


మార్కాపురంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళి


తర్లుపాడులో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళి

మార్కాపురం: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిశ చట్టంపై మహిళా పోలీసులు వై.శిరీష, కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు రవిశేఖర్‌రెడ్డిలు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఫోన్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయం, పుస్తకాల ప్రాధాన్యతను రవిశేఖర్‌రెడ్డి వివరించారు. స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర అంశంపై విద్యార్థినులకు గ్రంథ పాలకుడు జీవీ శివారెడ్డి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 20న బహుమతులు అందిస్తామని తెలిపారు.

తర్లుపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవాన్ని ఆదివారం లైబ్రేరియన్ పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధానీ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారత, దిశ చట్టం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు ముగ్గులు, పాటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కోటి మోహన్, ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చదవడం మాకిష్టం

పెద్దారవీడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దిశ చట్టం, సాధికార వ్యవస్థ గురించి చర్చ కార్యక్రమం, గ్రంథాలయంలో పుస్తకం పఠనం, పుస్తకాల ప్రదర్శన, బాలికలకు కుర్చీల పోటీలను నిర్వహించారు. గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం పాఠ్యపుస్తకాలనే కాకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు.


పెద్దారవీడులో కుర్చీ ఆటలో పాల్గొన్న బాలికలు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

కురిచేడు: జయశాలి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా కురిచేడు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం జరిగింది. జయశాలి పీడీ సుందరరావు 74వ జయంతి సందర్భంగా కురిచేడు క్రీస్తు సంఘం చర్చిలో ఏఐసీసీ మండల అధ్యక్షుడు పి. గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించమని క్రీస్తు పలికిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని సేవామార్గం, ప్రేమతత్వంతో పాటు భౌతికపరమైన సేవ అందించాలని నేర్పించారు. సేవామార్గంలో భాగంగా చలివేంద్రాలు ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, నిత్యావసర సరుకులు పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పి. రాజు, పి. వెంకటేశ్వర్లు, కె. అమృతరావు, యం. సుశీలరావు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న గురవయ్య

నేడు కొనకనమిట్లలో విద్యుత్ అదాలత్

కొనకనమిట్ల: కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెస్సెల్ ఫోరం, విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం కొనకనమిట్ల మండల కేంద్రంలో విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు దర్శి ఏడీఈ ఎస్.అబ్దుల్ కరీం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి ఎస్.విక్టర్ ఇమ్మానుయేల్, ఫోరం సభ్యులు ఒంగోలు సూపరింటెండెంట్ ఇంజినీర్ కే.వి.జి.సత్యనారాయణ, డివిజన్ స్థాయి విద్యుత్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఏడీఈ కోరారు.

థియేటర్‌లో వరల్డ్ కప్ మ్యాచ్ ఉచిత ప్రదర్శన

మార్కాపురం: భారత్–ఆస్ట్రేలియా క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు క్రీడాభిమానుల కోసం ఆదివారం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని విజయటాకీస్‌లో ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేశారు. థియేటర్ మొత్తం క్రికెట్ అభిమానులతో నిండిపోయింది. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీ కృష్ణ, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు హర్షితబాబీ, కశ్శెట్టి నగేష్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, రంగయ్య, నాసర్‌వలి తదితరులు మ్యాచ్‌ను వీక్షించారు. థియేటర్ వద్ద ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏఎస్సై మునాఫ్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కంభం: కంభం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన క్రికెట్ బహిరంగ వీక్షణకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఇండియా – ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ ఆదివారం కావడం పట్టణంలో తొలిసారిగా బహిరంగ ప్రాంతంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్క్రీన్‌తో పాటు భారీ జాతీయజెండా ఏర్పాటు చేశారు.

బిగ్ స్క్రీన్‌పై వరల్డ్ కప్ వీక్షణ

దర్శి: ఐసీసీ వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలందరూ వీక్షించిచేదుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి క్రీడాభిమానులు భారీగా తరలివచ్చారు. టెంట్లు వేసి తాగు నీరు ఏర్పాటు చేశారు. ఫ్లడ్ లైట్లు కూడా ఏర్పాటు చేశారు.

వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ వీక్షించిన మంత్రి సురేష్

యర్రగొండపాలెం: ఇండియా – ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వీక్షించారు. క్రికెట్ అభిమానులు మ్యాచ్‌ను బిగ్ స్క్రీన్‌లో వీక్షించేందుకు ఆదివారం స్థానిక గాయత్రి థియేటర్‌లో ఏర్పాటు చేశారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను క్రికెట్ అభిమానుల మధ్య కూర్చొని మంత్రి వీక్షించారు. ఆయన వెంట ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సచివాలయాల మండల అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా, రోషిరెడ్డి ఉన్నారు.


క్రికెట్ మ్యాచ్‌ను చూస్తున్న ఎమ్మెల్యే కేపీ తదితరులు


కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాచ్ తిలకిస్తున్న అభిమానులు



క్రికెట్ వీక్షించేందుకు ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్


హాజరైన క్రీడాభిమానులు

ల్యాబ్ టెక్నీషియన్ సేవలు మరువ లేనివి


చిరంజీవిని సత్కరిస్తున్న సిబ్బంది

పెద్దదోర్నాల: ల్యాబ్ టెక్నీషియన్ చిరంజీవి సేవలు మరువ లేనివని ప్రభుత్వ వైద్యాధికారిణి కళా సంధ్య కొనియాడారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఒంగోలు ఎంసీ హెచ్ హాస్పిటల్‌కు వెళ్తున్న సందర్భంగా ఆయనకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. డాక్టర్ రసూల్, డాక్టర్ శంకర్ రెడ్డి,, డాక్టర్ బాల ఈశ్వరయ్య, చింతల సీహెచ్ఓ మంత్రు నాయక్, భరత్ భూషణ్, హెడ్ నర్స్ ఎలిజిబెత్, ఆరోగ్య మిత్రలు దర్శనం రాంబాబు, మందగిరి చంద్రశేఖర్, మణి కుమార్, స్టాఫ్ నర్స్ రాజేష్ నాయక్, ఫార్మాసిస్ట్ పిచ్చిరెడ్డి, వెంకటరమణ, ఎల్.టి.శ్రీను, స్టాఫ్ నర్స్‌లు విజయ జ్యోతి, భాగ్యలక్ష్మి బాయ్, మేరీ బాయ్, నిర్మల బాయ్, ఎస్తేరు, ఎం.లక్ష్మీ, పద్మావతి, నాగ మల్లేశ్వరి, చింతల, కొర్రపోలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన ఏపీఆర్ అధినేతలు


మిథున్‌రెడ్డితో ఏపీఆర్ అధినేతలు

పొదిలి: రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని ఏపీఆర్ గ్రూపు సంస్థల అధినేతలు ఆవుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ కలిసిన వారిలో డైరెక్టర్లు ఆవుల సంజీవరెడ్డి, ఆవుల ప్రవీణ్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఆవుల జయరామిరెడ్డి, ఆవుల చంద్రశేఖరరెడ్డి, సంగు గోపాలరెడ్డి, ముల్లా జిలానీ, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు వై ఏపీ నీడ్స్ జగన్

దొనకొండ: మండలంలోని పోలేపల్లి గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొంటారన్నారు. గ్రామంలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన సచివాలయంను ప్రారంభిస్తారు. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు నారపురెడ్డి తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ కోరారు.